

నేడు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు రాక

ప్రజాశక్తి - శ్రీకాకుళం

కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శుక్రవారం జిల్లాలో పర్యటిస్తారని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.40 గంటలకు ఇచ్ఛాపురం చేరుకుని స్వేచ్ఛావతి అమ్మవారిని దర్శించుకుని, మున్సిపల్ కార్యాలయంలో 10.30 గంటలకు పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు కవిటి మండలంలోని రామయ్యపుట్టుగలో స్థానికులను కలుసుకుంటారు. సాయంత్రం నాలుగు గంటలకు టెక్కలి జూనియర్ కళాశాల మైదానానికి చేరుకుని ర్యాలీలో పాల్గొంటారు. రాత్రి తొమ్మిది గంటలకు శ్రీకాకుళం నగరంలోని తన నివాసానికి చేరుకుంటారని తెలిపారు.

విస్తారంగా వర్షాలు

- జిల్లాలో సగటున 16.1 మి.మీ వర్షపాతం నమోదు
- సంతబొమ్మాళిలో అత్యధికంగా 65.75 మి.మీ వర్షం
- నేటి నుంచి మూడు రోజుల పాటు వర్షసూచన
- కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూమ్ నంబరు **08942 240557**

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

బంగాళాఖాతంలో కొనసాగుతున్న రుతుపవన ద్రోణి ప్రభావంతో జిల్లావ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. జిల్లాలో గురువారం సగటున 16.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. సంతబొమ్మాళి మండలంలో అత్యధికంగా 65.75 మి.మీ వర్షం కురిసింది. బంగాళాఖాతంలో శుక్రవారం అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్న వార్తలతో మరో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. కలెక్టరేట్‌లో 08942 240557 నంబరుతో కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేశారు. మండల, డివిజన్ స్థాయిలో కంట్రోల్‌రూమ్‌లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో తహశీల్దార్లు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి, విద్యుత్‌శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

జిల్లావ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో వ్యవసాయ పనులు జోరందుకోనున్నాయి. జిల్లాలో ఈ ఖరీఫ్‌లో అన్నిరకాల పంటలు కలిపి 4,21,655 ఎకరాల్లో వేస్తారని అంచనా వేశారు. వరి పంటను 3,87,322.5 ఎకరాల్లో వేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. మూడు వారాల వ్యవధిలో వర్షాలు అడపాదడపా కురవడంతో క్రమేణా పంటల సాగు పెరుగుతోంది. ఖరీఫ్‌లో జూన్ 31వ తేదీ నాటికి అన్నిరకాల పంటలు కలిపి 24,148 ఎకరాల్లో రైతులు వేశారు. అందులో 19,990 ఎకరాల్లో వరి వేశారు. గురువారం నాటికి అన్నిరకాల పంటలు కలిపి 2,21,380 ఎకరాల్లో వేశారు.



కంట్రోల్‌రూమ్ ఏర్పాటు

రాష్ట్రంలో మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం వెల్లడించారు. వాతావరణ శాఖ (ఐఎండి) జిల్లాలో మరింత ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపిందన్నారు. ముందు జాగ్రత్త చర్యగా కలెక్టరేట్‌లో 08942 240557 ఫోన్ నంబరుతో (డిజాస్టర్ మేనేజ్‌మెంట్) డిపిఎం ఫోన్ నంబర్ 7794082017 కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, అంతా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

పలు మండలాల్లో వర్షపాతం వివరాలు

మండలం	ప్రాంతం	కురిసిన వర్షం (మి.మీల్లో)
సంతబొమ్మాళి	సంతబొమ్మాళి	65.75
రణస్థలం	పైడిభీమవరం	49.75
పలాస	పలాస	47.75
రణస్థలం	గరికపాలెం	43.50
కవిటి	రాజపురం	34.5
ఎచ్చెర్ల	ఎచ్చెర్ల	33.75
కోటబొమ్మాళి	కోటబొమ్మాళి	33.0
నందిగాం	మదనాపురం	30.0
ఆమదాలవలస	తిమ్మాపురం	27.25
ఇచ్ఛాపురం	అరకభద్ర	25.5
శ్రీకాకుళం	మహిళాకళాశాల	21.0
హిరమండలం	గొట్టాబ్యారేజీ	10.25
గార	కళింగపట్నం	8.0
బూర్జ	మదనాపురం	7.25

మొత్తం 53 శాతం మేర పంటల సాగవుతున్నట్లుగా నమోదైంది. అందులో వరి పంట 2,00,715 ఎకరాల్లో సాగవుతున్నట్లు నమోదైంది. ఇందులో వెదల సాగు అధికంగా ఉంది. మొత్తం 1.95,745 ఎకరాల్లో రైతులు వేశారు. నారుమళ్లు 12,860 ఎకరాల్లో వేశారు. మొత్తమ్మీద వరి 52 శాతం నమోదైంది. జిల్లాలో మరో మూడు రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో వెదలు మరింత ఎక్కువ విస్తీర్ణంలో పడే అవకాశం ఉందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

ఇతర పంటలకూ సానుకూలం

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో ఇతర పంటల సాగుకూ సానుకూల వాతావరణం నెలకొంది. మొక్కజొన్న పంటను ఈ ఖరీఫ్‌లో 25,270 ఎకరాల్లో వేయాలని లక్ష్యంగా నిర్ధేశించుకోగా 18.197.5 ఎకరాల్లో (72 శాతం) సాగవుతోంది. మినప, పెసర, కంది తదితర పంటలను 9,063 ఎకరాల్లో వేస్తారని అంచనా వేయగా 2,468 ఎకరాల్లో (27 శాతం) సాగువుతోంది.

లోటు తీరుతుందా?

ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జూన్ ఒకటో తేదీ నుంచి జూలై 18 వరకు సాధారణంగా 229.7 మి.మీ వర్షం పడాల్సి ఉండగా 213.2 శాతం నమోదైంది. ఖరీఫ్‌లో ఈ కాలానికి 7.2 శాతం లోటు వర్షపాతం కొనసాగుతోంది. జూన్‌లో సాధారణంగా 134.9 మి.మీ వర్షం కురవాల్సి ఉండగా 142.4 మి.మీ వర్షం కురిసింది. అదనంగా 5.6 శాతం వర్షం కురిసింది. జూలై ఒకటి నుంచి 18వ తేదీ వరకు జిల్లాలో సాధారణంగా 94.8 మి.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 84.3 శాతం నమోదయింది. జూలైలో 18 రోజులకు గానూ 11శాతం లోటు వర్షపాతం కొనసాగుతోంది. ఖరీఫ్ కాలానికి సంబంధించి జిల్లాలో ఎనిమిది మండలాల్లో అధిక వర్షపాతం నమోదైంది. మరో 11 మండలాల్లో సాధారణ వర్షం కురిసింది. వజ్రపుకొత్తూరు, పోలాకి, బూర్జ, జి.సిగడాం మండలాల్లో తీవ్ర వర్షపాతం లోటు కొనసాగుతోంది. అల్పపీడన ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వార్తల నేపథ్యంలో జిల్లాలో వర్షపాతం లోటు భర్తీ కావచ్చని వ్యవసాయశాఖ అధికారులు భావిస్తున్నారు.



మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

సర్వజన ఆస్పత్రిని ఆదర్శంగా తీర్చిదిద్దాలి

- ఖాళీల భర్తీకి చర్యలు
- సౌకర్యాల కల్పనపై దృష్టిసారిస్తాం
- రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తే ఊరుకునేది లేదు
- వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

సర్వజన ఆస్పత్రిని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో గురువారం నిర్వహించిన ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆస్పత్రి వాతావరణం మారాలని, అందుకు అవసరమైన నిధులు తీసుకొస్తానని చెప్పారు. ఆస్పత్రిలో లిఫ్ట్ లేకపోతే రోగులను ఎలా తీసుకొస్తారని ప్రశ్నించారు. రూ.15 లక్షలు అందుబాటులో ఉన్నా లిఫ్ట్ బాగు చేయలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్షణమే లిఫ్ట్ మర్మమతులు చేపట్టాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ షకీలాను ఆదేశించారు. చిన్న చిన్న అత్యవసర పనులు ఏమైనా ఉంటే చేయించిన తర్వాత అనుమతి తీసుకోవాలన్నారు. ఆస్పత్రిలో ఏయే విభాగంలో ఖాళీలు ఉన్నాయో కలెక్టర్‌తో చర్చించి జాబితా తయారు చేసి ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. ఆస్పత్రికి కేటాయించిన పోస్టుల్లో ఎన్ని ఖాళీలు ఉన్నాయని మంత్రి అడగ్గా, 231 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆమె బదులిచ్చారు. ఆస్పత్రికి అవసరమైన సిబ్బంది, పరికరాలు తదితర వివరాలను తెలియజేస్తే ప్రిన్సిపాల్ సెక్రటరీతో మాట్లాడుతానన్నారు. రక్తనిల్వల కొరత లేకుండా రక్త సేకరణ క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. రక్తం నిల్వ చేసేందుకు రెండు ఫ్రీజర్స్ అవసరమవుతాయని రక్త సేకరణ విభాగాధికారి చెప్పగా, సిఎస్ఆర్ ఫండ్స్ లేదా పలు పరిశ్రమలు ఉన్నాయని వారి నుంచి వితరణగా తీసుకోవాలని సూచించారు. రోగులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూను అమలు చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. మెనూ సరిగ్గా అమలు చేయకపోతే ఇప్పుడున్న కాంట్రాక్టును రద్దు చేసి కొత్తగా మారుస్తామని చెప్పారు.

ప్రతి వార్డులో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి మరుగుదొడ్డికి నంబరు వేసి అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉన్నదీ, లేనిదీ తెలియజేయాలని ఆదేశించారు. సెక్యూరిటీకి ఐదు నెలల నుంచి వేతనాలు అందలేదని చెప్పగా, కాంట్రాక్టర్ తనను కలవాలని ఆదేశించారు. ఒపి వద్ద వేచి ఉండే రోగులకు కూర్చోడానికి ఫ్యాన్లు, కుర్చీలు ఉండాలని, దాతల నుంచి సేకరించాలని మంత్రి సూచించారు. ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలు ఉన్నా రోగులను పిహెచ్‌సిల నుంచి జిల్లా కేంద్రానికి రిఫర్ చేస్తున్నారని, జిల్లా కేంద్రం నుండి కెజిహెచ్‌కు రిఫర్ చేస్తారని ఇది పద్ధతి కాదని హితవు పలికారు. ఆస్పత్రికి అవసరమయ్యే ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్ల వివరాలను తెలియజేస్తే తెప్పించే బాధ్యత తీసుకుంటానన్నారు. పిజి విద్యార్థులకు అందుతున్న వసతి సౌకర్యాలపై ఆరా తీశారు. ప్రయివేట్ అంబులెన్స్‌లు అధిక రేట్లు వసూలు చేస్తున్నట్లు మంత్రి చెప్పి ఒక రేటు నిర్ణయించాలని, అందుకు ఆర్‌డిఒతో మాట్లాడతానని చెప్పారు. మురుగు నీటిశుద్ధి కేంద్రం పనిచేస్తుందీ, లేనిదీ తనకు తెలియజేయాలని ఆదేశించారు. రోగుల వద్ద నుంచి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే, అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోస్ట్‌మార్టం వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని, ఇకపై అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆస్పత్రికి సంబంధించిన అంశాలపై సూపరింటెండెంట్ షకీలా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్, ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటాచలం, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి బి.మీనాక్షి, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ రాజ్యలక్ష్మి, మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ పైడిశెట్టి జయంతి, పలు విభాగాల వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విలువల వ్యవస్థ రెడ్‌క్రాస్

జాయింట్ కలెక్టర్ నవీన్



ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న జెసి నవీన్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ఉత్తమ విలువలు, వెల కట్టలేని సేవలతో శ్రీకాకుళం రెడ్‌క్రాస్ జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతలు సాధించిందని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ అన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ సర్వసభ్య సమావేశాన్ని స్థానిక బాపూజీ కళామందిర్‌లో గురువారం నిర్వహించారు. రెడ్‌క్రాస్ వ్యవస్థాపకులు హెన్రీ డ్యునాంట్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం వార్షిక నివేదికను రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ పి.జగన్మోహనరావు, కార్యదర్శి బి.మల్లేశ్వరరావు ఇతర కమిటీ సభ్యులుతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ రెడ్‌క్రాస్ జిల్లాలో ఒక మహోన్నత వ్యవస్థగా ఎదిగిందని కొనియాడారు. రక్తదాన శిబిరాలు నిర్వహించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తాన్ని అందిస్తోందని చెప్పారు. సింగల్ డోనర్ ప్లేట్‌లెట్స్, కళ్యాణ్ మగటపల్లి నేత్ర సేకరణ కేంద్రం నుంచి కార్నియాలను సేకరించి విశాఖపట్నం మోహిన్ నేత్ర నిధికి అందిస్తోందని తెలిపారు. రెడ్‌క్రాస్ ఉచిత వైద్య కేంద్రం, మెడిసన్ బ్యాంకు స్థాపించి, ప్రజారోగ్య పరిరక్షణ కమిటీ ఆధ్వర్యాన ఉచితంగా మందులను అందించడం, ఉచిత అంబులెన్స్ సర్వీస్, పర్యావరణ సంరక్షణకు మొక్కలు నాటడం, నాటించడం, శాంతా అనురాగ నిలయం, సి.వి నాగజ్యోతి ఆనంద నిలయం ద్వారా పేదలకు అండగా నిలవడం వంటి ఎన్నో సేవలకు రెడ్‌క్రాస్ చిరునామాగా నిలుస్తోందని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాల్లో ముఖ్యంగా కరోనా మహమ్మారి విజృంభణ కాలంలో రెడ్‌క్రాస్ సేవలు అమూల్యమన్నారు. రక్తదానం, ఎస్‌డిపిపై అవగాహన కల్పిస్తున్న మోటివేటర్లను, నేత్రదానం చేసిన దాత కుటుంబసభ్యులను, 50కి పైగా రక్త నిల్వలను అందించిన వారికి జ్ఞాపిక, ప్రశంసాపత్రాలను అందించి సత్కరించారు. తొలుత ఫోటో ఎగ్జిబిషన్ ను జెసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌతు శిరీష, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.చెన్నకేశవరావు, పి.రజనీకాంతారావు, పి.శ్రీకాంత్, పెంకి చైతన్య, అవార్డు గ్రహీతలైన పలు విద్యాసంస్థలు, పరిశ్రమలు, ఆస్పత్రుల ప్రతినిధులు, సామాజికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో వెయిట్ లిఫ్టింగ్ అకాడమీ!

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

ప్రజాశక్తి - న్యూఢిల్లీ

ప్రపంచస్థాయి వసతులు, సౌకర్యాలతో కూడిన అంతర్జాతీయ వెయిట్‌లిఫ్టింగ్ అకాడమీని శ్రీకాకుళం జిల్లాలో ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన సహకారం ప్రభుత్వం అందిస్తుందని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఒలింపిక్ పతక విజేత, జిల్లావాసి కరణం మల్లీశ్వరితో అన్నారు. ఢిల్లీలో గురువారం వారిరువురి మధ్య జరిగిన స్నేహపూర్వక భేటీలో పలు అంశాలు చర్చకు వచ్చాయి. ఒలింపిక్స్‌లో పతకం సాధించిన తొలి భారత మహిళా అథ్లెట్‌గా చరిత్ర సృష్టించించిన రోజులు తనకు ఇప్పటికీ గుర్తున్నాయన్నారు. తెలుగు వారి ఖ్యాతిని, సిక్కోలు గౌరవాన్ని అంతర్జాతీయ స్థాయిలో చాటి చెప్పిన కరణం మల్లీశ్వరి అంటే జిల్లా ప్రజలు ఎంతగానో అభిమానిస్తారని రామ్మోహన్ నాయుడు గుర్తు చేసుకున్నారు. ఢిల్లీ స్పోర్ట్స్ యూనివర్సిటీ తొలి వైస్ ఛాన్సలర్‌గా క్రీడాభివృద్ధికి ఆమె చేస్తున్న కృషిని కొనియాడారు. అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించే నైపుణ్యాలున్న వారు తెలుగు రాష్ట్రాల్లో మెండుగా ఉన్నారని, వారిని గుర్తించి సానపడితే అద్భుతాలు సృష్టించవచ్చని కరణం మల్లీశ్వరి తెలిపారు. క్రీడలపై రామ్మోహన్ నాయుడుకు ఉన్న ఆసక్తిని, క్రీడాభివృద్ధికి కేంద్రమంత్రిగా చేస్తున్న ఆలోచనలను ఆమె అభినందించారు. త్వరలోనే శ్రీకాకుళం వస్తానని, క్రీడాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ముందడుగు వేస్తానని తెలిపారు.



కేంద్రమంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న మల్లీశ్వరి



ర్యాలీలో పాల్గొన్న జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా

హెల్మెట్ తప్పనిసరి


ప్రజాశక్తి - శ్రీకాకుళం లీగల్

ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలని జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. హెల్మెట్ వినియోగంపై నగరంలోని జిల్లా కోర్టు నుంచి డే అండ్ నైట్ కూడలి వరకు గురువారం అవగాహనా ర్యాలీని నిర్వహించారు. తల మీదే.. రక్షణ మీదే, హెల్మెట్ ధరించండి... రక్షణ పొందండి అంటూ ర్యాలీ పొడవునా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు సంభవించిన సమయంలో హెల్మెట్ లేకపోవడం వల్ల చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. హెల్మెట్‌ను ధరించడం వల్ల ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ పరిరక్షణకు కార్యాచరణ

ప్రజాశక్తి- కొత్తూరు

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు దశల వారీ కార్యాచరణను ప్రకటించామని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్‌కుమార్ తెలిపారు. మండలంలోని మెట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెట్టూరు, నివగాం, మాతల, కుంటిభద్ర ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని, ఈ తరుణంలో ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షణకు దశలవారీ కార్యాచరణ ప్రకటించామని తెలిపారు. ఈనెల 22 నుంచి 30 వరకు రాష్ట్రస్థాయి విద్యాశాఖ అధికారులకు, ఆగస్టు 5 నుంచి 15 వరకు రాష్ట్రంలోని ఎమ్మెల్యేలకు, ఆగస్టు 20 నుంచి 30 వరకు మూడు వేల సంతకాలతో మంత్రులకు వినతిపత్రాలను అందజేస్తామని తెలిపారు. సెప్టెంబరు ఒకటి నుంచి పది వరకు ముఖ్యమంత్రికి 50 వేలు పోస్టుకార్డుల ద్వారా ఉద్యమాన్ని తెలియజేస్తామన్నారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, కొత్త ప్రభుత్వం విద్యారంగంపై దృష్టి సారించకపోవడంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు విడుదల చేసిన జిఒ నంబరు 117ని తక్షణమే రద్దు చేయాలన్నారు. అలాగే 55 జిఒ ప్రకారం టీచర్లను కేటాయించాలన్నారు. ఫ్రీప్రైమరీలో ఒకటి నుంచి ఐదు తరగతులు ఒకే పాఠశాలలో నడపాలని డిమాండ్ చేశారు. హైస్కూల్‌లో రెండు మీడియంలనూ సమాంతరంగా కొనసాగించాలన్నారు. మున్సిపల్ స్కూళ్లలో పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలన్నారు. బదిలీలు, ఉద్యోగోన్నతులు నిర్వహించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థికపరమైన అంశాలపై ప్రభుత్వం దృష్టిపెట్టాలన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు దండు ప్రకాశరావు, జిల్లా కార్యదర్శులు బోడ శ్రీను, జి.మాధవరావు, కొత్తూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.విజయ్‌కుమార్, ఎ.శోభనబాబు, డి.రాంబాబు, బాలకృష్ణ, బి.సంతోష్‌కుమార్, బి.పురుషోత్తం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కిషోర్‌కుమార్

పెట్టుబడి సాయం జమ చేయాలి

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

రైతులకు పెట్టుబడి సాయంగా ప్రభుత్వం ఇస్తామన్న రూ.20 వేలు రైతులు, కౌలు రైతుల ఖాతాల్లో తక్షణమే జమ చేయాలని ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు డిమాండ్ చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రైతుసంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండలంలోని చిలకపాలెం గ్రామ సచివాలయ కార్యదర్శికి గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ మోటార్లకు మీటర్లు పెట్టేందుకు గత ప్రభుత్వం తెచ్చిన జిఒ నంబరు 22 రద్దు చేసి, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కొనసాగించాలని కోరారు. కౌలు రైతులకు భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు ఇచ్చి బ్యాంకు రుణాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు కౌలు రైతులకు అమలు చేయాలన్నారు. ఉపాధి హామీ పనులను 200 రోజులకు పెంచి రోజు కూలి రూ.600 ఇవ్వాలని కోరారు. పంటల బీమా పరిహారాన్ని రైతులకు అందించాలని కోరారు. చిలకపాలెంలో ఐదు వారాలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధి బిల్లులు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. చిలకపాలెంలో నారాయణపురం భూముల్లో క్వారీకి అనుమతి ఇవ్వడం వల్ల ప్రొక్లెయినర్లతో రైతుల జీడి చెట్లను తొలగిస్తున్నారని, క్వారీ గోతుల్లో పడి పశువులు మృతి చెందుతున్నాయని తెలిపారు. మృతి చెందిన ఆవుకు నష్టపరిహారం ఇవ్వాలని, క్వారీ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు టి.నందోడు, కె.అప్పన్న, పి.కైలాస్, బి.వెంకటేష్, బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న రైతుసంఘం నాయకులు

పక్కా ప్రణాళికలతో జిల్లా ప్రగతికి బాటలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

పక్కా ప్రణాళికతో జిల్లా అభివృద్ధికి బాటలు వేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నగరంలోని కోడి రామ్మూర్తి స్టేడియం పున: నిర్మాణ పనులను ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి గురువారం ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ స్వప్నిల్ దినకర్‌తో కలిసి ఆర్అండ్‌బి, క్రీడా శాఖ, కాంట్రాక్టర్‌తో సమీక్షించారు. అనంతరం విలేకరుల సమావేశంలో స్టేడియం పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్‌కు రెండేళ్ల సమయం ఉన్నా తొమ్మిది నెలల్లో పూర్తి చేయాలని కోరామని, ఏడాది లోపే పూర్తి చేసి ఇస్తామని హామీనిచ్చారని చెప్పారు. శ్రీకాకుళం - ఆమదాలవలస రహదారికి అత్యవసరంగా రూ.కోటి మంజూరు చేశామని తెలిపారు. కొత్తరోడ్డు కూడలి నుంచి వాకలవలస వరకూ యుద్ధప్రాతిపదికన పనులు చేపడతామన్నారు. గత ఐదేళ్లలో వంశధార నుంచి చుక్క నీరు పలాస, వజ్రపుకొత్తూరుకు ఇవ్వలేకపోయారని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.90 లక్షలతో 1.70 లక్షల ఎకరాలకు నీరు అందించామని తెలిపారు. మూలపేట పోర్టును పూర్తి చేసి, అక్కడే మినీ ఎయిర్‌పోర్టును నిర్మిస్తామమన్నారు. ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు, కొత్త గిడ్డంగులు నిర్మించి మత్స్యకారుల వలసలను నివారిస్తామని తెలిపారు.

ఎస్‌పిని కలిసిన ఎమ్మెల్యే ఎన్ఇఆర్

ప్రజాశక్తి- రణస్థలం

జిల్లా ఎస్‌పి మహేశ్వర్ రెడ్డిని ఎస్‌పి కార్యాలయంలో గురువారం ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను ప్రస్తావించారు. ఆయనతో పాటు పలువురు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.


ఎస్‌పికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు



మాట్లాడుతున్న విసి రజని

వర్సిటీకి మంచి పేరు తీసుకురావాలి

విసి కె.ఆర్ రజని

ఎచ్చెర్ల: క్యాంపస్ విద్య పూర్తిచేసుకున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి వర్సిటీకి మంచి పేరు తీసుకురావాలని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ కె.ఆర్.రజని అన్నారు. వర్సిటీ విద్యావిభాగం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన బి.ఇడి(ప్రత్యేకం) విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మెరుగైన, విలువలతో కూడిన సమాజానికి ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, ఉపాధ్యాయ విద్య కోర్సు పూర్తిచేసిన వారిపై మరింత బాధ్యత ఉంటుందన్నారు. వర్సిటీ రెక్టార్ అడ్డయ్య, రిజిస్ట్రార్ పి.సుజాత, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.అనురాధ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో విద్యా విభాగం సమన్వయకర్త డా.హెచ్. సుబ్రహ్మణ్యం, విభాగం అధ్యాపకులు డా.ఎన్.వి.స్వామినాయుడు, డా.జె.ఎల్.సంధ్యారాణి, డా.ఎన్.శ్రీనివాస్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

విద్యతోనే విద్యార్థుల ప్రగతి

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

ప్రతి విద్యార్థి తరగతులకు క్రమం తప్పకుండా హాజరు కావాలని, బాగా చదువుకోవాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరావు అన్నారు. గురువారం ఎచ్చెర్ల ట్రిపుల్ ఐటిలో ఏర్పాటు చేసిన పియుసి పూర్తి చేసిన విద్యార్థులకు నియామక పత్రాలను ఎమ్మెల్యే చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమానికి రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం ట్రిపుల్ ఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ కొక్కిరాల వెంకట గోపాల ధన భాలాజీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యతోనే మనం భవిష్యత్ లక్ష్యాలను సాధించు కోగలమని, తద్వారా సమాజంలో ఉన్నతమైన స్థానంలో విద్యార్థులు నిలిచేందుకు విద్య ఎంతో తోడ్పాటు అందిస్తుందన్నారు. ఇంజినీరింగ్ మొదటి 1 నుంచి 5 ర్యాంక్‌లు పొందిన ధనరాజు, త్రిష, సత్య జయదేవ, తరుణ్ కుమార్, జీవానందకు నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎఒ ముని రామకృష్ణ, డీన్ మోహన్ కృష్ణ చౌదరి, డీన్ వెల్ఫేర్ రవి, కౌన్సిలింగ్ కో-ఆర్డినేటర్లు రమణ, రమేష్, టిడిపి నాయకులు చౌదరి బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.


నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే అశోక్

సాగునీరు విడుదల

ప్రజాశక్తి- సోంపేట

మండలంలోని బాతుపురం వద్ద మహేంద్ర తనయ నదిలో నిర్మించిన పైడిగాం ఛానల్ వద్ద గురువారం ఎమ్మెల్యే అశోక్ సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడు మండలాల్లోని రైతులకు సాగునీరు అందించే పైడిగాం ప్రాజెక్టు అభివృద్ధికి చర్యలు తీసుకుంటా నన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఎఇ సిహెచ్.సూర్యప్రకాష్ నాయకులు, చిత్రాడ శ్రీను, ఎస్.చంద్రమోహన్, యు.బ్రహ్మానందం, ఎం.నాగేశ్వరరావు, ఎం.రవి, మదన్మోహన్, బాబూరావు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సకాలంలో ఆస్పత్రికి తరలించాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

రోగులను సకాలంలో ఆస్పత్రికి తరలించి చికిత్స అందేలా విధులు నిర్వహించాలని 108 జిల్లా అధికారి హరిప్రసాద్ అన్నారు. గురువారం పట్టణంలోని పాత మున్సిపల్ ఆఫీసు వద్ద ఉండే 108 వాహనాన్ని పరిశీలించి అంబులెన్స్ శుభ్రత, పనితీరు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోగులకు కావాల్సిన మందులను ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా సరి చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. వర్షాకాలంలో వాహనాన్ని నడిపేటప్పుడు, విధులు నిర్వహించేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి సూచించారు. మున్సిపాలిటీ, మండల ప్రజలు ప్రభుత్వం ఉచితంగా నడుపుతున్న 108 వాహనాన్ని అత్యవసర పరిస్థితుల్లో వినియోగించు కోవాలని కోరారు. ఈయనతో పాటు ఇఎంటి యు.శేఖరరావు, పైలట్ ఎం.చిన్నారావు ఉన్నారు.

న్యాయం జరిగే వరకు పోరాటం

ప్రజాశక్తి- కవిటి

తమకు శాశ్వత తరగతి ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసి, తమ బిడ్డలకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని బెంతు ఒరియా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సుమన్ బిసాయి అన్నారు. తమ సమస్యల పరిష్కారానికి బెంతు ఒరియాలు చేస్తున్న రిలే నిరాహార దీక్ష 205వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా గురువారం దీక్షలో ఆటో యునియన్ సభ్యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు తరగతి ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో విద్యార్థులు, నిరుద్యోగులు తమ విలువైన అవకాశాలు కోల్పోయి, వెనుకబాటుకు గురవుతున్నారని అన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడిన బెంతు ఒరియా మహిళలు చాలా వరకు ప్రభుత్వ పథకాలకు దురమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.


దీక్షలో పాల్గొన్న బెంతు ఒరియాలు

హెల్మెట్.. రక్షణ కవచం

ప్రజాశక్తి- ఆమదాలవలస

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను తప్పనిసరిగా వినియోగించాలని జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్.మణి అన్నారు. గురువారం పట్టణంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కణితి విజయలక్ష్మి భాయ్ ఆధ్వర్యంలో హెల్మెట్ వినియోగంపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోటార్ వాహనాల చట్టం విధి విధానాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. హెల్మెట్ ధరించకపోవడం వలన ప్రమాదాల బారిన పడి యువతీ, యువకులు మృతి చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్మెట్‌ను బరువుగా కాకుండా బాధ్యతగా భావించాలని అందుకే హెల్మెట్‌ను ధరించి ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండి వాటిని పాటించాలన్నారు. న్యాయవాదులు, పోలీసు యంత్రాంగం, కోర్టు సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ ఉపయోగాన్ని తెలియజేస్తూ ప్రజల్లో చైతన్యం వచ్చేలా నినాదాలు చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ సీపాన గోవిందరావు, న్యాయవాదులు పైడి వరహానరసింహం, ప్రభాకరరావు, రాజేశ్వరరావు, సత్యం పాల్గొన్నారు.

పొందూరు: ద్విచక్ర వాహనదారులు రహదారి ప్రమాదాల నుంచి రక్షణకు హెల్మెట్‌ను వినియోగించాలని జూనియర్ సివిల్ జడ్జి బి.జ్యోత్స్న అన్నారు. పొందూరు జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆధ్వర్యంలో హెల్మెట్ వినియోగంపై 'వన్ కె వాక్' కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ కూడలి నుంచి సిస్టమ్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఎస్ఐ వెంకట రమణ, కోర్టు సూపరెంటెండెంట్ సత్యనారాయణ, న్యాయ వాదులు, జి.సిగడాం, పొందూరు పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

టెక్కలి రూరల్ : వాహనదారుడు, వెనుకున కూర్చున్న వారు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించి ప్రాణాలను కాపాడు కోవాలని జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.హెచ్.తేజచక్రవర్తి అన్నారు. అంబేద్కర్ కూడలి నుంచి ఇందిరాగాంధీ కూడలి వరకు న్యాయవాదులతో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టెక్కలి మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ డి.సంజీవరావు, వి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



ఆమదాలవలస : ర్యాలీ నిర్వహిస్తున్న జడ్జి, సిబ్బంది



ఇచ్ఛాపురం : ర్యాలీ నిర్వహిస్తున్న న్యాయవాదులు

పలాస: హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు నియంత్రించ వచ్చునని సివిల్ కోర్టు జడ్జి యు.మాధురి అన్నారు. కోర్టు ఆవరణ నుంచి జీడి పిక్క బొమ్మ వరకు బార్ అసోసియేషన్, సిబ్బంది హెల్మెట్ వినియోగంపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్.విశ్వేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ జిఎంఎస్ అనిల్‌రాజు, తాండ్ర మురళి, కోత రజనికుమార్, కొమర దేవరాజు, రవికుమార్, జి.ప్రభాకర్, శ్యామ్, సూపరింటెండెంట్ కె.కృష్ణ, ఎఎస్ఐ సంజీవరావు విద్యా వాహిని ప్రిన్సిపాల్ తిరుమలరావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: హెల్మెంట్ వాడకం వల్ల ఉపయోగాలను వివరిస్తూ... సివిల్ జడ్జి పరేష్‌కుమార్ ఆధ్వర్యాన పట్టణంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. బార్ అసోసియేషన్ సభ్యులు, ప్రెసిడెంట్ ఎన్.రమణయ్యరెడ్డి, నాగరాజ్ పాత్రో, భగవాన్‌దాస్, ఎస్.లక్ష్మీనారాయణ, సూర్యనారాయణ జగ్గారావు, ప్రహల్లాదరెడ్డి, వేణు, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, శాంతి నికేతన్, ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: ద్విచక్రవాహనం నడిపిన, వెనుక కూర్చోన్న ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించండి- ప్రాణాలు కాపాడు కోండని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు బి.ఎం.ఆర్.ప్రసన్నలత అన్నారు. ఈ మేరకు న్యాయవాదులో కోటబొమ్మాళి మెయిన్ రోడ్డులో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. న్యాయవాద సంఘ అధ్యక్షులు లకినేని శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు నారాయణ రావు, కార్యదర్శి తిరుమలరావు, పూజారి వాసుదేవరావు, డి.నరసింహమూర్తి, అప్పలనాయుడు, బి.ధర్మారావు, కె.మన్మథరావు, వై.వెంకటరావు, కె.వెంకటరావు పాల్గొన్నారు.

సోంపేట: ద్విచక్ర వాహనదారులంతా హెల్మెట్ వినియోగించాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. కోర్టుల సముదాయం నుంచి ఆర్‌టిసి కాంప్లెక్స్ వరకు అవగాహనా ర్యాలీ చేపట్టారు. ఎస్ఐ హైమావతి, బార్ అధ్యక్షుడు ఎం. సర్వేశ్వరరావు, కోర్టు సిబ్బంది జోగారావు, ఎన్.ఎస్.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కొత్తూరు : హెల్మెంట్ రక్షణ కవచమని జూనియర్ సివిల్ జడ్జి కె.రాణి అన్నారు. ఈ మేరకు కోర్టు ఆవరణ నుంచి కూర్మదాసుపురం, కొత్తూరు వీధుల్లో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. న్యాయవాదులు రాడ రాజు, ఆరుబోలు ధర్మారావు, పోలీసులు పాల్గొన్నారు.



పొందూరు : ర్యాలీలో పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి జ్యోత్స్న, సిబ్బంది



సోంపేట : ర్యాలీ నిర్వహిస్తున్న న్యాయవాదులు, పోలీసులు



కోటబొమ్మాళి : అవగాహనా ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు



కొత్తూరు : అవగాహనా ర్యాలీ నిర్వహిస్తున్న న్యాయవాదులు


వినతిపత్రం అందజేస్తున్న ఆశావర్కర్లు

'ఆశా'లకు కనీస వేతనం ఇవ్వాలి

ప్రజాశక్తి- పలాస

ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని, రాజకీయ వేధింపులు ఆపాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి డిమాండ్ చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే గౌతు శిరీషకు వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు ఆశా వర్కర్లకు వర్తింపజేయాలన్నారు. ఆన్‌లైన్ చేయాడానికి నాణ్యమైన సెల్‌ఫోన్‌లు ఇవ్వాలని కోరారు. విశ్రాంత గ్రాడ్యూటీ, పెన్షన్ అమలు చేయాలని విన్నవించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయంగా ఎవరినీ ఇబ్బందికి గురిచేయమని తెలిపారు. ఆశా వర్కర్ల సమస్యలను సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం.లావణ్య, జి.కృష్ణవేణి, బి.లక్ష్మి, పి.మీనా, ఐ.యజ్ఞ, ఎస్.శ్రీలత, ఎన్.ద్రౌపది, రమణమ్మ, ధనలక్ష్మి, కుమారి పాల్గొన్నారు.

'ఫెర్రో అల్లాయిస్' లాకౌట్ నోటీసు

టెక్కలి రూరల్ : మండలంలోని రావివలసలో ఉన్న ఫెర్రో అల్లయిస్ పరిశ్రమకు ఈ నెల 31 నుంచి లాకౌట్‌ను విధిస్తున్నట్లు యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కాలంలోనే పరిశ్రమను పున:ప్రారంభించిన యాజమాన్యం... కొద్ది రోజుల్లోనే మళ్లీ లాకౌట్ నోటీస్ ఇచ్చింది. దీంతో కార్మికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమలో తయారవు తున్న ఉత్పత్తికి మార్కెట్‌లో ధర లేకపోవడంతో ఈ నెల 31న చివరి పనిదినంగా యాజమాన్యం నోటీసులో పేర్కొంది. మళ్లీ రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని కార్మికులు ఆందోళన చెందుతున్నారు.

నేడు మంత్రులకు సన్మానం

టెక్కలి: కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడులను శుక్రవారం టెక్కలిలో సన్మానిస్తున్నట్లు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరి ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక శ్యాంసుందరా పురం వద్ద ఉన్న జగతిమెట్ట వద్ద ర్యాలీ ప్రారంభిస్తామని అన్నారు. అక్కడి నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వద్దకు ర్యాలీ చేస్తున్నామని అన్నారు. అక్కడ వారికి పౌర సన్మానం చేయను న్నామన్నారు. కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రేపు జిల్లా ఆస్పత్రి కమిటీ సమావేశం

టెక్కలి రూరల్ : టెక్కలి జిల్లా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం ఈనెల 20న నిర్వహించనున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ బి.సూర్యారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్న సమావేశానికి వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొంటారని అన్నారు. ఈ సమావేశంలో ఆస్పత్రి అభివృద్ధి, సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు.

ల్యాండ్ టైట్లింగ్ రద్దుపై హర్షం

కోటబొమ్మాళి: ల్యాండ్ టైట్లింగ్ యాక్టు రద్దు, ఉచిత ఇసుక విధానం అమలుపై రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షణీయమని టిడిపి రజక సాధికార రాష్ట్ర కమిటీ సభ్యుడు నౌపడ రామారావు, ఆనందం అన్నారు. కోటబొమ్మాళిలో గురువారం విలేకరులతో మాట్లాడారు. టిడిపి ప్రభుత్వం ఉన్నంత కాలం శాశ్వతంగా ఉచిత ఇసుక విధానం అమల్లో ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేయడం దేశంలోనే ఇదో గొప్ప చారిత్రాత్మక విషయమని అన్నారు.

అధ్యక్షునిగా అబ్దుల్లా కొనసాగింపు

ఇచ్ఛాపురం : పట్టణంలోని లాలపేట ఉన్న హజరత్ యూసఫ్ టేకియా దర్గా అధ్యక్షులు అబ్దుల్లా కొనసాగుతారని వక్ బోర్డు ఇన్‌స్పెక్టర్ ఆడిటర్ అబ్దుల్ సాధిక్‌షేక్, రియోజ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దుర్గాకు సంబంధించి మేనేజ్‌మెంట్ కమిటీ కాలం పరిమితి ఈ నెల 26తో ముగియనుందని అన్నారు. ఈ విషయమై హైకోర్టు స్టే ఇచ్చినందున ప్రస్తుతమున్న మేనేజ్ మెంట్ కమిటీ అబ్దుల్లా అధ్యక్షునిగా రాష్ట్ర వక్ బోర్డు కొత్త కమిటీ నియమించేంత వరకు కొనసాగుతారని తెలిపారు.

చీడివలసలో వైద్య శిబిరం

బూర్జ: మండలంలోని చీడివలసలో గురువారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గుత్తావల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రోజా రోగులకు పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ప్రస్తుతం విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటి పరిసరాలు చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచివడబోసిన నీటిని తాగాలన్నారు. శిబిరంలో సూపర్‌వైజర్ పద్మావతి, సిహెచ్ఒ, ఎఎన్ఎంలు పాల్గొన్నారు. అలాగే మండలంలోని అన్నంపేట గ్రామంలో కూడా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

'రిమ్స్' కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం

నగరంలోని సర్వజనాస్పత్రిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ బి.మురళి, సిఐటియు నగర కన్వీనర్ ఆర్.ప్రకాశరావు కోరారు. ఈ మేరకు వ్యవసాయశాఖశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును రిమ్స్‌లో గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 600 మంది కార్మికులు శానిటేషన్, సెక్యూరిటీ, ఎస్‌టిపి, పెస్ట్ కంట్రోల్ తదితర విభాగాల్లో 15 ఏళ్లుగా పనిచేస్తున్నారని అన్నారు. కోవిడ్ కాలంలో ఎన్ని కష్టాలొచ్చినా, వేతనాలు నెలల తరబడి పెండింగ్‌లో పెట్టినా రోగులకు సేవలందించడంలో మొక్కవోని దీక్షతో పనిచేశామని మంత్రికి వివరించారు. పెరిగిన ధరలకనుగుణంగా వేతనాలు పెంచడంలో కాంట్రాక్టర్లు వైఫల్యం చెందుతున్నారని వెల్లడించారు. గతంలో అధికారులకు సమస్యలను ఎన్నిసార్లు విన్నవించుకున్నా పరిష్కారం కాలేదన్నారు. ప్రతిసారీ వేతనాలు నాలుగు నెలలపాటు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం శానిటేషన్ కార్మికులకు నెలకు రూ.12,650, సెక్యూరిటీలకు 9,598 మాత్రమే ఇస్తున్నారు. పిఎఫ్ సక్రమంగా అమలు చేయడం లేదని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. రోజువారి వేతనం కాకుండా, నెలవారి కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎం.సూర్యనారాయణ, కె.రవి పి.రామారావు, రాజేంద్ర, సావిత్రి, సంతోషి, కుమారి, ఐ.లక్ష్మి, కృష్ణవేణి, భారతి, మోనిక, సిహెచ్.నాయుడు పాల్గొన్నారు.

వీరులకు వందనం

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

వీరులారా... భరతమాత ముద్దు బిడ్డలారా మీకు వేలకు వేలు వందనాలు... జై జవాన్ భారత్ మతాకు జై అంటూ దేశ సేవలో వీరమరణం పొందిన జై. జగదీశ్వరరావు, డొక్కరి రాజేష్ అమర రహే అని వందలాది మంది విద్యార్థుల నినాదాలతో పూండి బస్టాండ్ దేశభక్తితో పులకించింది. సాయి వినీత్ విద్యా సంస్థలకు చెందిన సుమారు 900 మంది విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి పూండి బస్టాండ్ వద్ద గురువారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 16న జమ్మూ-కాశ్మీర్‌లో ముష్కర్లతో కాల్పుల్లో నందిగాం మండలం వల్లభనాయుడుపేటకు చెందిన జగదీశ్వరరావు, సంతబొమ్మాళి మండలం చెట్లతాండ్రకు చెందిన డి.రాజేష్ వీర మరణం పొందిన విషయం విదితమే. వీరులు త్యాగాలు చరిత్ర పుటల్లో నిలిచి పోయాయని, వారి సేవలను దేశం ఎల్లప్పుడూ గుర్తించు కుంటుందని అన్నారు. విద్యార్థులు జాతీయ జెండాలు చేతపట్టుకుని ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ శాంతి ర్యాలీ నిర్వహించి తమ దేశభక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో సాయి వినీత్ విద్యా సంస్థ ప్రిన్సిపాల్ అన్నెపు కైలాష్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ బత్తిని శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు బగాది గణేష్, సాయిప్రసాద్ పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు


ఉబాలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

యాంత్రీకరణకు ప్రాధాన్యం

ప్రజాశక్తి- పోలాకి

ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ రంగంలో యాంత్రీకరణకు ప్రాధాన్యత పెరిగిందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మండలంలోని మబగాంలో తన వ్యవసాయ క్షేత్రంలో ఉబాలు యంత్రంతో వరి నాట్లు వేసిన కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో రైతాంగమంతా వ్యవసాయ యాంత్రీకత వైపు మారాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కూలీల కొరతను అధిగమించడానికి ఇది అత్యంత ఆవశ్యకమని పేర్కొన్నారు. అందుకే ప్రభుత్వం రైతులకు ఆదుకునేందుకు రాయితీపై యంత్రాలు అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ పి.చిరంజీవి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ రోజారత్నం, ఉడుపు యంత్రం ఆపరేట్ సన్యాసప్పలనాయుడు పాల్గొన్నారు.

మర్రికొమ్మల తొలగింపు

కవిటి: మండలంలోని కుసుంపురం పంచాయతీ జుత్తుపుట్టుగ కూడలి రోడ్డుపై గురువారం భారీ మర్రి వృంలోని ఓ పెద్దకొమ్మ 33 కెవి లైన్‌పై విరిగిపడింది. దీంతో ఆ మార్గంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న విద్యుత్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితి చక్కదిద్దారు. సంఘటన సమయంలో ప్రయాణికులు లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం సంభవించలేదు. సమాచారం తెలుసుకున్న వెంటనే పరిస్థితి చక్కదిద్దిన విద్యుత్, రెవెన్యూ సిబ్బందికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.


కొమ్మలను తొలగిస్తున్న సిబ్బంది


పురస్కారాన్ని అందుకుంటున్న సభ్యులు

కళా సమితికి పురస్కారం

ప్రజాశక్తి- టెక్కలి

టెక్కలి ప్రజా చైతన్య కళా సమితి సేవలకు పురస్కారం లభించింది. జిల్లా కేంద్రంలోని బాపూజీ కళామందిర్‌లో గురువారం రెడ్‌క్రాస్ వార్షిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెసి ఎం.నవీన్, రెడ్‌రకాస్ రాష్ట్ర వైస్ చైర్మన్ పి.జగన్మోహనరావు చేతుల మీదుగా సమితి నిర్వాహకులు పురస్కారాన్ని అందుకున్నారు. కళా సమితి ఇప్పటి వరకు 59 మందితో నేత్రదానాలు చేయించడం, 13 విడతలుగా రక్తదాన శిబిరాలు నిర్వహించడం వంటి స్వచ్ఛంద సేవలకు ఈ పురస్కారం లభించింది. పురస్కారాని ప్రజా చైతన్య కళా సమితి నిర్వాహకులు మూల తాతయ్య, దూసి ఆంధ్రాస్టాలిన్, బమ్మిడి కృష్ణారావు, అనిశెట్టి చిట్టెన్న, డి.పూర్ణిమలు ఆందుకున్నారు. పురస్కారం అందుకోవడంపై వ్యవస్థాపకులు డాక్టర్ నంబాళ్ల దిలీప్‌కుమార్, ఆకుల ప్రకాశరావు, బోడ్డ ఆయ్యబాబు, దల్లి వీరాస్వామిరెడ్డి, చిలుకు కృష్ణారావులు హర్షం వ్యక్తం చేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి- బూర్జ

చెట్ల కొమ్మలు తొలగించుట, విద్యుత్ లైన్ల నిర్వాహణ చేపట్టడం వలన శుక్రవారం మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.బయ్యన్నాయుడు ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బూర్జ మండలం సెక్షన్ ఫీడర్ పరిధిలో వున్న పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించాలని కోరారు.

సంతబొమ్మాళి : మండలంలోని బోరుభద్ర సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని టెక్కలి ఇఇ జి.శంకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. పిన్నింటిపేట సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతులు చేపడుతున్న సందర్భంగా బోరుభద్ర వైపు వెళ్లే 33/11 కెవి లైన్‌లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని అన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలుపుదల చేస్తున్నామని, వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

కవిటి: మండలంలోని 11 కెవి భైరిపురం ఫీడర్‌లో మరమ్మతులు కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఇఇ జి.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 11కెవి లైన్ మైంటెనెన్స్ పనులు, చెట్లు కొమ్మలు తొలగించనున్న నేపథ్యంలో భైరిపురం, డి.జి.పుట్టుగ, నెలవంక, కపాసుకుద్ది పంచాయతీ పరిధిలోని గ్రామాలకు, వ్యవసాయ సర్వీసులకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని అన్నారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

నందిగాం : మండలంలోని పలు విద్యుత్ గ్రామాల పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని విద్యుత్‌శాఖ ఎఇ వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. నందిగాం, పెంటపూరు, కనితివూరు, హరిదాసుపురం, దిమిలాడ, గొల్లవూరు గ్రామాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలుపుదల చేస్తున్నామన్నారు. సబ్‌స్టేషన్‌లో మెంటెనెన్స్ పనులు చేపడు తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో జవాను మృతి

ప్రజాశక్తి- సోంపేట


శ్రీకాంత్ సాహు (ఫైల్)

ఆగి ఉన్న లారీని ఢీకొట్టి ఒకరు మృతి చెందగా, మరొకరు గాయపడిన ఘటన మండలంలోని గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సోంపేట నుంచి బారువ వైపు వెళుతున్న లారీ వేక్సిల్ విరిగిపోడంతో రోడ్డుపై ఆగిపోయింది. బారువాకు చెందిన ఆర్మీ ఉద్యోగి శ్రీకాంత్ సాహూ, స్నేహితుడు కలిసి ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. ఆగి ఉన్న లారీని గమనించకుండా బైక్‌తో ఢీకొనడంతో శ్రీకాంత్ సాహు అక్కడికక్కడే మృతి చెందాడు. ఇంకొకరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుడు పది రోజుల క్రితం సెలవుపై స్వగ్రామం వచ్చారు. మిగతా వివరాలు తెలియరావాల్సి ఉంది. బారువ ఎస్ఐ చంద్రశేఖర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాలునిపై కుక్క దాడి

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండలంలోని చిన్నజొన్నవలస నిర్వాసిత కాలనీకి చెందిన 11 ఏళ్ల చల్లా సతీష్‌పై గురువారం కుక్క దాడి చేసింది. సతీష్ సైకిల్‌పై వీధిలోకి వెళుండగా... అదే గ్రామానికి చెందిన వైద అచ్యుతరావు తన కుక్కను విడిచిపెట్టి ఉసిగొలిపాడు. దీంతో ఒక్కసారిగా కుక్క బాలుడిపై దాడి చేసి శరీరంపై తీవ్రంగా గాయపరిచింది. బాలుడు కేకలు వేయడంతో తల్లిదండ్రులు అక్కడకు చేరుకొని కుక్క నుంచి కాపాడాడు. వెంటనే జొన్నవలస 30 పడకల ఆస్పత్రికి తరలించారు. ఈ రెండు కుటుంబాల మధ్య కొంతకాలంగా ఉన్న మనస్పర్థలు కారణంగా కుక్కని వదిలినట్లు బాలుడు తండ్రి తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్ఐ వెంకటేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి



వజ్రపుకొత్తూరు: మండలంలోని కొత్తపేట పంచాయతీ జగనన్న కాలనీ ఉన్న గుంట పోలయ్యకు చెందిన ఆవు గురు వారం విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. ఉదయం నుంచి వర్షం కురవడంతో పోలయ్య ఆవును మేతకు విడిచిపెట్టాడు. కాలనీ సమపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మేత మేస్తుండగా... విద్యుతషాక్‌కు గురై మృతి చెందింది. దీని విలువ రూ.50 వేలు ఉంటుందని యజమాని వాపోయారు. గత ప్రభుత్వం ట్రాన్స్‌ఫార్మర్‌కు సంరక్షణ కంచె ఏర్పాటు చేయక పోవడం వల్లే ప్రమాదం జరిగిందని టిడిపి నాయకుడు, మాజీ సర్పంచ్ పాపారావు ఆరోపించారు.


ట్రాన్స్‌ఫార్మర్ నుంచి వస్తున్న మంటలు

ట్రాన్స్‌ఫార్మర్ నుంచి మంటలు

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి మేజర్ పంచాయతీ ఎన్‌టిఆర్ నగర్‌లో గురువారం సాయంత్రం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ (డిటిఆర్) నుంచి ఒక్కసారిగా మంటలు వచ్చాయి. దీంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. ఉదయం నుంచీ వర్షం పడడంతో డిటిఆర్ నుంచి పెద్ద శబ్దంతో మంటలు, పొగలు వచ్చాయి. కొంత సమయా నికి మరలా యథావిధిగా మారడంతో స్థాని కులు విద్యుత్‌శాఖ సిబ్బందికి సమాచారం అందించారు. తరుచూ డిటిఆర్ నుంచి మంటలు వస్తున్నాయని, చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

శివాలయానికి గ్రానైట్ వితరణ

ప్రజాశక్తి- పలాస

మండలంలోని మాకన్నపల్లిలో నిర్మిస్తున్న శివాలయం నిర్మాణానికి రూ. 2.20 లక్షలు విలువ చేసే 1500 అడుగుల గ్రానైట్‌ను పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు దువ్వాడ శ్రీధర్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయం నిర్మాణానికి తన వంతుగా సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ సైని దేసయ్య, కుత్తుం వినోద్ కుమార్, బమ్మిడి హేమాచలం, గ్రామస్తులు పాల్గొన్నారు.


ఆలయ కమిటీ సభ్యులతో శ్రీధర్

ఆక్రమణల గుర్తింపు

ప్రజాశక్తి- పాతపట్నం

పాతపట్నం పట్టణ నడిబొడ్డున సర్వే నంబరు 16(1)లో 5.02 ఎకరాల విస్తీర్ణంలోని విలువైన ఎర్ర చెరువులో సుమారు రెండెకరాలు వరకు ఆక్రమణకు గురైందని ఇటీవల స్థానికులు ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే స్పందించి రెవెన్యూ అధికారులతో పరిశీలించి నివేదిక అంద జేయాలని దేశించారు. దీంతో మండల సర్వేయర్ రామ గణపతి, సచివాలయ సర్వేయర్లు అనిల్, షణ్ముఖ, ఆర్ఐ భువన్, విఆర్ఒ పార్థసారథిలు గురువారం పరిశీలి ంచారు. ఈ పరిశీలనలో ఆక్రమణలు గుర్తించి జియో ట్యాగ్ చేశారు. పట్టణ ప్రజలు వాకింగ్ చేసేందుకు వీలుగా పార్కును తయారు చేస్తామని తెలిపారు.

బీమా చెక్కు అందజేత

సోంపేట : మండలంలోని జి.డి.పుట్టుకకు చెందిన సాన అనసూయ ఇటీవల మృతి చెందిది. ఆమె భర్త సానా యాదగిరికి సోంపేట డిసిసిబి బ్యాంకు కార్యాలయంలో మేనేజర్ ఎస్.చంద్రశేఖర్, ఫీల్డ్ ఆఫీసర్ నవీన్లు రూ.2 లక్షల బీమా చెక్కును గురువారం అందజేశారు. సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ బీమా సొమ్మును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వీర జవాన్లకు నివాళి

ప్రజాశక్తి- మందస

జమ్ము-కాశ్మీర్లో ఉగ్రదాడిలో వీర మరణం పొందిన జవాన్లకు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది గురువారం నివాళ్లర్పించారు. నందిగాం మండలం వల్లభనాయుడుపేట చెందిన జవాన్ జగదీశ్వరరావు, సంతబొమ్మాళి మండలానికి చెందిన రాజేష్ అనే జవాన్ ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన విషయం విదితమే. కార్యక్రమంలో రఘుపతిరావు, ఎఒ రిషేశ్వరరావు, ఎహెచ్ సరేష్, కార్యదర్శి కె.జయప్రకాష్, ఎంసిఒ మోహనరావు, ఒఎస్ ఇందిర పాల్గొన్నారు.

మంత్రి పరామర్శ

నందిగాం: ఇటీవల జమ్మూ-కాశ్మీర్లో ఉగ్రదాడిలో అమరుడైన సనపల జగదీశ్వరరావు కుటుంబాన్ని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్లు గురువారం మృతుని భార్య సమత, కుమార్తెలను, తల్లిదండ్రులు మల్లేశ్వరరావు, రాయణమ్మలను పరామర్శించి తమ ప్రగాఢ సాను భూతిని తెలిపారు. దేశ సేవకు నిమగ్నమై అసువులు బాసిన జగదీశ్వరరావు సేవలు దేశం ఎప్పుడూ గుర్తుంచు కుంటుందన్నారు. కార్యక్రమంలో వారితో పాటు టిడిపి నాయకులు అజయ్కుమార్, బాలకృష్ణ, కోరమ ఉన్నారు.

నేత్ర వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి- రణస్థలం

కంటి ఆరోగ్యానికి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని కళ్యాణి కంటి ఆస్పత్రి పారామెడికల్ ఆప్తాలమిక్ ఆఫీసర్ ఎస్.కళ్యాణి అన్నారు. మండల కేంద్రంలో ఉన్న కళ్యాణి కంటి ఆస్పత్రి ఆవరణలో గురువారం ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి 201 మంది హాజరయ్యారు. వైద్య పరీక్షలు నిర్వహించి 35 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేసి శ్రీకాకుళం శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రికి తరలిం చారు. ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ ఇంద్రి యాలు అన్నింటిలో కన్ను ప్రధానమైనది, కళ్లను సంరక్షించుకోవడం మన బాధ్యతన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

పలాస: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని స్పష్టి ఐక్యత ఫొటో గ్రాఫర్ యూనియన్ అధ్యక్షుడు చిట్టిబాబు అన్నారు. కాశీబుగ్గ పెంటిభద్ర వద్ద సృష్టి ఐక్యత ఫొటో అండ్ విడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన గురువారం క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్లు క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనడం ద్వారా స్నేహ సంబంధాలు మెరుగు పడుతుందన్నారు. గెలుపు, ఓటమిని సమానంగా తీసుకోవాలన్నారు. ఇటీవల రానున్న ఫొటోగ్రాఫర్ దినోత్సవం సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిం చామని తెలిపారు. గెలుపొందిన టీమ్కు ఫొటోగ్రాఫర్ల దినోత్సవం రోజున అందజేస్తామని చెప్పారు. తొలిరోజు జరిగిన క్రికెట్ టోర్నమెంట్ సి టీమ్ విజేతగా నిలిచింది. టోర్నమెంట్ కమిటీ మెంబర్లుగా నందు, సునీల్, అభి, బాలు, మోహన్, శ్యాంలు వ్యవహరించారు. జయరాం, గణేష్, సుందర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటికి విద్యార్థుల ఎంపికపై హర్షం



ప్రిన్సిపాల్ను సన్మానిస్తున్న సాయికుమార్

రణస్థలం: స్థానిక ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఇటీవల విడుదలైన ట్రిపుల్ ఐటి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఒకే స్కూల్ నుంచి 20 మంది ఎంపిక కావడం హర్షణీయమని మండల ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్ అన్నారు. గురువారం పాఠశాలకు వచ్చి విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఏకంగా ఒకే స్కూల్కు చెందిన 20 మంది విద్యార్థులు ఐఐటికి ఎంపికయ్యేటట్టు విద్యను అందించిన పాఠశాల ప్రిన్సిపాల్ పొట్నూరు శ్రీధర్ను శాలువతో సత్కరించారు. భవిష్యత్లో మరిన్ని మంచి ఫలితాలు సాధించాలన్నారు. అలాగే విద్యార్థులకు బోధన అందించిన ఉపాధ్యాయులు అందరిని అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పిటిసి టి.సీతారాం, కొండ ములగాం సర్పంచ్ గొర్లె అప్పలనాయుడు, ఎంపిటిసి రెడ్డి వాసు, ఎస్ఎంఎస్ చైర్పర్సన్ టేకి బ్రహ్మాజీ పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ

ప్రజాశక్తి- పలాస

ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో ఐసిసి కమిటీలను ఏర్పాటు చేస్తుందని ఎంపిడిఒ మెట్ట వైకుంఠరావు, ఎంఇఒ సిహెచ్.శ్రీనివాసరావు, ఐసిడిఎస్ పిఒ లావణ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు, వైద్య సిబ్బందికి 'పోష్' యాక్ట్పై గురువారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడెక్కడ మహిళలపై దాడులు, లైంగిక వేధింపులకు గురవుతున్నారని అన్నారు. అటువంటి ఘటనలు పున రావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అందులో భాగంగా ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో పది మందికి మించి పనిచేస్తున్న మహిళలను ఐసిసి కమిటీలుగా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఏమైనా ఘటనలు జరిగితే కమిటీల ఆధారంగా బాధితులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎస్.సరస్వతి, పైల అరుణ, సునీత, దానమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐసిడిఎస్ పిఒ లావణ్య

కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపుపై సర్వే



సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

పోలాకి: కుష్టువ్యాధి అనుమానిత వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి పిహెచ్సిలో మెరుగైన వైద్యం అందిస్తామని పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విస్తరణాధికారి డాక్టర్ నల్లి రవికుమార్ అన్నారు. పోలాకిలో ఆశా కార్యకర్తలు, వాలంటీలర్లతో ఇంటింటికీ వెళ్లి కుష్టు అనుమానిత వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వేను గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిహెచ్సి పరిధిలో 47 టీమ్లతో 10,526 ఇళ్లు సర్వే చేస్తాయని చెప్పారు. శరీర వర్ణం కంటే తక్కువ వర్ణంలో రాగి రంగులో నూనె వలె ప్రకాశవంతంగా మెరిసే మచ్చలు, స్పర్శ లేని మచ్చలు, కనుబొమ్మలపై వెంట్రుకలు రాలిపోవడం, ముక్కు నుంచి రక్తం రావడం, నరాలు దళ సక్రమంగా మారిపోవడం వంటి లక్షణాలు కుష్టువ్యాధిగా అనుమానించవచ్చునని తెలిపారు. అనుమానిత వ్యాధిగ్రస్తులకు పిహెచ్సిలో స్క్రీనింగ్ చేసి నిర్ధారిత కేసులకు ఎండిటి చికిత్స చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంగం శేఖర్బాబు, బరాటం లక్ష్మి, రామకృష్ణ, వెంకటరావు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం

ప్రజాశక్తి- కవిటి

ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు చింతామణి ట్రస్ట్ (హైదరాబాదు వారి సాయంతో) చేస్తున్న ఆర్థిక సాయం వెలకట్టలేనిదని వక్తలు అన్నారు. మండలంలోని కొత్తపాలెంకు చెందిన గంట కోదండరావు ఐటి పాట్నాలో మెకానికల్ ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఆర్థిక సమస్య ఎదుర్కొంటున్న కోదండరావును దత్తత తీసుకున్న చింతామణి ట్రస్టు అతని సెమిస్టర్ ఫీజుల నిమిత్తం రూ.40వేలు అందించింది. కార్యక్రమంలో పాండవ చంద్రశేఖర్, బెందాళం రమేష్, ఆరింగి మధు, బెందాలం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : మండలంలోని లొద్దపుట్టి పక్కన ఉన్న ఒడిశా రాష్ట్రం పేటూరుకు చెందిన తిప్పన ముకుంద కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ సేవా సంస్థ రూ.7 వేలు చికిత్స నిమిత్తం ఆర్థికసాయం అందజేశారు.



కవిటి : ఆర్థికసాయం అందిస్తున్న సభ్యులు

అభివృద్ధికి కృషి చేస్తా



ఎమ్మెల్యేకు చిత్రపటాన్ని అందజేస్తున్న వాకర్స్ ప్రతినిధులు

శ్రీకాకుళం: జిల్లా అభివృద్ధి, ఎచ్చెర్ల నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. స్టార్ వాకర్స్క్లబ్ పూర్వ అధ్యక్షుడు, వ్యాపారవేత్త కామేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక బ్లూఎర్త్ హోటల్లో నిర్వహించిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. విద్యార్థి దశ నుంచి ఎన్నో సమస్యలపై పోరాడుతూ వచ్చానని, ఉన్నత చదువులు పూర్తి చేసి దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించినా ప్రజలకు సేవ చేయాలనే తపనతో నడికుదిటిపాలెం చేరుకున్నానన్నారు. గత 12 ఏళ్లుగా తాను ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ స్థానిక సంస్థల రాజకీయాల్లో పనిచేస్తూ వచ్చానన్నారు. తాను, తన అనుయాయులు ఎన్నో కేసులు ఎదుర్కోవాల్సి వచ్చినా వీటిపై పోరాటం సాగిస్తూ ఎమ్మెల్యే స్థాయికి చేరు కోగలిగానన్నారు. ఎమ్మెల్యే కావడంతో లక్ష్యం నెరవేరినట్టు కాదని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించడమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. డిఐపి ఆర్ఒ కె.చెన్నకేశవరావు మాట్లాడుతూ సంఘ సేవకుడిగా ప్రజలకు పరిచయమైన ఈశ్వరరావు రాజకీయాల్లోనూ అదే స్థాయిలో ఎదగడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ప్రెస్క్లబ్ అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. జోగినాయుడు, చెలికాని సీతారామయ్య, జి. ఇందిరాప్రసాద్, బి.వి.రవిశంకర్, ఉద్యానశాఖ ఎడి రత్నాల వరప్రసాద్, వాకర్స్ ఫౌండేషన్ పాల్గొన్నారు.

బోరుకు మరమ్మతులు

ప్రజాశక్తి- పొందూరు

మండలం పిల్లలవలసలో సర్పంచ్ బుడుమూరు పోలినాయుడు పర్యవేక్షణలో గురువారం తాగునీటి బోరుకు మరమ్మతులు చేపట్టారు. గ్రామంలోని బస్టాండ్ వీధిలో కొన్ని రోజులుగా పాడైపోయిన తాగునీటి బోరుకు సిబ్బంది మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకు వచ్చారు. తాగునీటి బోరు మరమ్మతులకు 15వ ఆర్థిక సంఘం నిధులను వెచ్చించినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. బోరుకు మరమ్మతులు చేపట్టి వినియో గంలోకి తీసుకు రావడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

రణస్థలం: మండలంలోని రణస్థలంలో వైసిపి నాయకులు పసుపురెడ్డి సురేష్ ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్కుమార్ గురువారం సురేష్ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో వైసిపి నాయకులు పిన్నింటి లక్ష్మునాయుడు, మహంతి జోగినాయుడు, మహంతి గురునాయుడు, దురగాసి రామారావు, చందక వెంకటరమణ, టేకి బ్రహ్మాజీ, జగ్గరోతు రాజారావు, కొమ్మోజు ఉమ, పసుపురెడ్డి సంతోష్, గొర్లె శ్రీను, పులప రాజేష్, పైడి గోవింద, నాయకులు ఉన్నారు.



కంచిలి : రికార్డులను పరిశీలిస్తున్న డిఎల్పిఒ రమణ

పారిశుధ్య మెరుగుకు చర్యలు

కంచిలి: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో పారిశు ధ్య మెరుగుకు చర్యలు చేపట్టాలని మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు డిఎల్పిఒ ఐ.వి.రమణ ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో కార్య దర్శులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాలు కుస్తున్నాయని, ఈ సమయంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. అందుకు పారిశుధ్య మెరుగుకు చర్యలు చేపట్టాల న్నారు. కాలువల్లో పూడికలు తీయించడం, బావుల వద్ద, కుళాయిల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం ఎమ్మెస్ పల్లి సచివాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు.

సోంపేట : సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా గ్రామాల్లో పారిశుధ్య మెరుగుపరచాలని డిఎల్పిఒ ఐ.వి.రమణ అధికారులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. సోంపేటలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్డి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చదువే విద్యార్థులకు ఆస్తి

పలాస: చదువే ఆస్తి అని, అందుకు విద్యార్థులు చిన్నతనం నుంచే చదువుపై దృష్టిసారించాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు, డిగ్రీ కళాశాల విశ్రాంత లెక్చరర్ హనుమంతుడు ఎందు దొర అన్నారు. మండలంలోని మాకన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలో గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన మాజీ రైస్ మిల్లుల సంఘం అధ్యక్షుడు, వ్యాపారవేత్త దోకి రామారావు ఆర్థికసాయంతో విద్యార్థులకు గురువారం నోట్ పుస్తకాలు, బ్యాగ్లు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్లో ఉద్యోగాలు చేయా లంటే ప్రతి విద్యార్థికీ చదువు అవసరమన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు విద్యతో పాటు పాఠశాలలో మౌలిక సదు పాయాలు కల్పిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యదర్శి తమ్మినాన మాధవరావు, ట్రెజరర్ నెమలిపురి అప్పారావు, జాయింట్ సెక్రటరీ డాక్టర్ కుమార్ నాయక్, పూర్వ అధ్యక్షులు వీరఘట్టం వెంకటరావు, పాఠశాల కమిటీ అధ్యక్షులు మాధవరావు, కుత్తుం వినోద్, ఉపాధ్యాయులు ఆంజనేయులు, శ్రీనివాసరావు, కృష్ణారావు పాల్గొన్నారు.